Digital, tmedia.net.in
# టీ-మీడియా
tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
TMEDIA 11వ వార్షికోత్సవం 2016 - 2026 మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!
సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
మంగళవారం 18/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## తెలంగాణ 'సర్' ముసాయిదా జాబితా విడుదల

**టీ మీడియా, ఆగస్ట్ 17, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సవరణ ముసాయిదా ఓటరు జాబితా విడుదలైంది. ఎన్యుమరేషన్? తర్వాత రాష్ట్రంలో 78.03 శాతం ఓటర్లు ఉన్నారని సీఈవో సుదర్శన్? రెడ్డి తెలిపారు. ఎవరి ఓట్లయినా లేకపోయినట్లయితే ఫామ్? 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. 92 లక్షల మందికి నోటీసులు ఇస్తామని సీఈవో సుదర్శన్? రెడ్డి అన్నారు. ఆన్?మ్యాప్డ్? జాబితాలో ఉన్నవారికి కూడా నోటీసులు జారీ చేస్తామని వివరించారు. నోటీసులు అందుకున్నవారు సమాధానం ఇచ్చేందుకు సెప్టెంబర్? 16వ తేదీ తుదిగడువుగా పేర్కొన్నారు. 73 లక్షల మంది



ఏఎస్?డీ(అబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్) లిస్ట్?లో ఉన్నారని సుదర్శన్? రెడ్డి తెలిపారు.

# విజయవాడ రైల్వేలో అక్రమాల అనకొండలు



**⏭|వెలుగులోకి భారీ కుంభకోణాలు**

**⏭|సీబీఐకి ఫిర్యాదుల వెల్లువ**

**టీ మీడియా, , ఆగస్ట్ 17, విజయవాడ :** రైల్వే డివిజన్ కేంద్రంగా జరిగే అక్రమాలపై సీబీఐ దృష్టి సారించడంతో భారీ కుంభకోణాలే వెలుగులోనికి వస్తున్నాయి. తాజాగా రూ.15 లక్షలు లంచం తీసుకుంటూ బాపిరాజు అనే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ సీబీఐకి అడ్డంగా దొరకడం సంచలనంగా మారింది. రూ.179 కోట్ల 50లక్షల విలువైన ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ పనిని అనుకున్న లక్ష్యం కంటే ముందుగానే పూర్తిచేసినట్టుగా తేదీలను మార్చేసి గుత్తేదారు సంస్థకు రూ.7 కోట్లను బోనస్‌గా రైల్వే నుంచి ఇప్పించినందుకు రూ.15 లక్షలు లంచం తీసుకుంటున్నట్టు సీబీకి ఫిర్యాదు అందింది. దీంతో కాపుకాసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని ఇంజినీరింగ్ పనులు సహా పలు విభాగాల్లో అక్రమాలపై (మిగతా 2లో)

# 2027 డిసెంబర్ లోపు ఉస్మానియా, టిమ్స్ పూర్తి

## టిమ్స్‌ను ప్రారంభించిన సి ఎం రేవంత్‌రెడ్డి






**టీ మీడియా, ఆగస్ట్ 17, హైదరాబాద్ బ్యూరో:** కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ఉస్మానియా, టిమ్స్?, వరంగల్ ఆస్పత్రులను తీర్చిదిద్ది పేదలకు వైద్యసేవలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన వచ్చాక విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామని సీఎం తెలిపారు. విద్యలో అనేక నూతన విధానాలను తీసుకొచ్చామని వివరించారు. పేదల వైద్యాన్ని తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ ఉపాధి అవకాశాలు మన విద్యార్థులకు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. సనత్?నగర్?లోని మర్రి చెన్నారెడ్డి టిమ్స్? ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.2027 డిసెంబర్?లోపు ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం : ప్రైవేటు వైద్యం ఈ రోజుల్లో అత్యంత ఖరీదు వ్యవహారంగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. తమ పాలనలో ఆరోగ్యశ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్? కింద రూ.2,526 కోట్లు ఖర్చు పెట్టామన్న ఆయన, పేదల వైద్యం కోసం ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వైద్యశాఖపై రూ.21 వేల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి కూలిపోయేలా ఉందని, పదేళ్ల అధికారంలో ఉన్న వారికి ఉస్మానియా ఆస్పత్రి కడదామనే ఆలోచన రాలేదన్నారు.బీఆర్ఎస్? ప్రభుత్వం టిమ్స్? ఆస్పత్రులకు టెంకాయ కొట్టిందని, నిర్మాణాన్ని మాత్రం మర్చిపోయిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. టిమ్స్? ఆస్పత్రులు పూర్తయితే పేదల వైద్యానికి 10 వేల పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. 2027 డిసెంబర్? 9లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్? ఆస్పత్రులు పూర్తి (మిగతా 2లో)

# బాంబులతో దాడి చేస్తాం

**⏭|ఒమన్‌కు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ**

**టీ మీడియా, , ఆగస్ట్ 17, ఢిల్లీ బ్యూరో :** పశ్చిమాసియాలో వ్యూహాత్మకంగా అత్యంత ప్రాముఖ్యత కలిగిన హర్మూజ్ జలసంధి సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక్కడ జలసంధి నియంత్రణ విషయంలో ఇరాన్‌తో కలిసి అడుగులు వేయవద్దని ఒమన్‌ను తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. అమెరికా వైఖరికి విరుద్ధంగా ఒమన్ మధ్యలో జోక్యం చేసుకుంటే 'వారిపై బాంబుల వర్షం కురిపించి నాశనం చేస్తాం' అని ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఫాక్స్ న్యూస్ ప్రతినిధితో జరిగిన ఫోన్ కాల్‌లో ట్రంప్– పశ్చిమాసియా ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడారు. జూన్‌లో కుదిరిన 60 రోజుల అవగాహన ఒప్పందం (వీశీఖ) గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పశ్చిమాసియాలో యుద్ధాన్ని నివారించాలంటే ఇరాన్ వెంటనే తెల్ల జెండా ఎగరేసి లొంగిపోవాలని ట్రంప్ మరోసారి ఉద్ఘాటించారు. అయితే దీనికి సంబంధించి తనకు ఎలాంటి నిర్దిష్ట గడువు లేదని స్పష్టం చేశారు. 'ఈ విషయంపై నేనేం తొందర పడటం లేదు' అని వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రభుత్వంపై ఆర్థికంగా తీవ్ర ఒత్తిడి పెంచేందుకు అమెరికా నౌకాదళం అమలు చేస్తున్నటువంటి జల దిగ్బంధనం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ నాయకులు 'మంచి పోకర్ ఆటగాళ్లు' అయినప్పటికీ, అమెరికా నావల్ బ్లాకేడ్ కారణంగా ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంకా నవంబరులో జరగబోయే అమెరికా మధ్యంతర ఎన్నికలకు తన నిర్ణయాలకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు.

**అమెరికా ఆయుధ నిల్వలపై ట్రంప్ వ్యాఖ్యలు**

మరోవైపు పశ్చిమాసియాలో అమెరికా ఆయుధ నిల్వలు తగ్గిపోయాయన్న వార్తల్ని ట్రంప్ తోసిపుచ్చారు. ' మా మొత్తం ఆయుధ నిల్వల్లో ఇప్పటి వరకు మేం ఉపయోగించింది చాలా తక్కువ' అని బదులిచ్చారు. అయితే మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హయాంలో ఉక్రెయిన్‌కు వైమానిక రక్షణ వ్యవస్థలతో సహా ఎన్నో అధునాతన ఆయుధాల్ని ఇవ్వడం వల్ల ఈ ప్రాంతంలో కొన్ని ఆధునిక వ్యవస్థల్లో లోటు ఏర్పడిందని ట్రంప్ వివరించారు. అయినప్పటికీ తమ వద్ద ఇప్పటికీ తగినంత ఆయుధ సంపత్తి ఉందని సమర్థించుకున్నారు.ఇక్కడ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడానికి ప్రధాన కారణం–




హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే వాణిజ్య నౌకలకు పూర్తి భద్రత కల్పించేందుకు ఇరాన్, ఒమన్ దేశాలు చర్చలు కొనసాగించడమే. వారాల తరబడి జరిగిన చర్చల అనంతరం రెండు దేశాలు ఒక జాయింట్ షిప్పింగ్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. అమెరికా– ఇరాన్ అవగాహన ఒప్పందం ప్రకారం హర్మూజ్ జలసంధిలో సురక్షిత కొత్త నావిగేషన్ విధానాన్ని రూపొందించే బాధ్యతను ఇరాన్, మస్కట్‌లకు అప్పగించడంతోనే ఈ చర్చలు ప్రారంభమయ్యాయి. తమ ప్రయోజనాల్ని దెబ్బతీస్తుందేమోనని ఒమన్‌కు ట్రంప్ వార్నింగ్ ఇస్తున్నట్లు తెలుస్తోంది.

**జాప్యానికి 3 కారణాలివే**

ఈ చర్చల నిర్వహణపై ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి స్పందించారు. 'హర్మూజ్ జలసంధిలో అశాంతికి అలాగే అనిశ్చితికి అమెరికా చేపట్టిన సైనిక చర్యలే ప్రధాన కారణం.' అని ఆరోపించారు. తీరప్రాంత దేశాల సార్వభౌమాధికారాన్ని కాపాడుతూనే, వాణిజ్య నౌకల సురక్షిత ప్రయాణానికి మార్గదర్శకాలను రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు.ఇరాన్– ఒమన్ చర్చలు కొలిక్కి రావడానికి సమయం పడుతోందని, ఆలస్యానికి 3 ప్రధాన కారణాలు ఉన్నాయని బఘాయి వివరించారు. ఆయన ప్రకారం మొదటిది ఈ అంశం చాలా సంక్లిష్టంగా ఉండటం. రెండోది ఈ ప్రక్రియలో ప్రభావం చూపాలని అనేక వర్గాలు, భాగస్వామ్య దేశాలు ప్రయత్నిస్తుండటం అని అన్నారు.

# కావేరీ నదీ జలాల వివాదం

**⏭| కర్ణాటకకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు!**

**టీ మీడియ , ఆగస్ట్ 17, ఢిల్లీ బ్యూరో :** కావేరీ నదీ జలాల విడుదల వివాదంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తమిళనాడుకు నీటి విడుదల విషయంలో సి డబ్ల్యూ ఎం ఏ జారీ చేసిన ఆదేశాలను కర్ణాటక కచ్చితంగా పాటించాలని సూచించిన ధర్మాసనం, తాజా పరిస్థితులపై స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని కావేరీ అథారిటీని ఆదేశించింది. జలాశయాల్లో నీటి నిల్వ, ప్రస్తుత ప్రవాహం, తమిళనాడుకు విడుదల చేస్తున్న నీటి పరిమాణం తదితర పూర్తి వివరాలతో తదుపరి విచారణ నాటికి కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది.

తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆగస్టు 12, 13 తేదీల నుంచి 15 రోజుల పాటు రోజుకు



12,000 క్యూసెక్కుల నీటిని తమిళనాడుకు విడుదల చేయాలని సి డబ్ల్యూ ఎం ఏ ఇచ్చిన ఆదేశాల అమలుపై ఇరు రాష్ట్రాల సీనియర్ న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు.

**మా వాటా మాకు దక్కాల్సిందే**

తమిళనాడు తరపున సీనియర్ న్యాయవాది సి.ఎస్. వైద్యనాథన్ వాదిస్తూ.. సి డబ్ల్యూ ఎం ఏ ఆదేశాలు ఉన్నప్పటికీ తమిళనాడుకు తగినంత నీరు అందడం లేదని, ఫలితంగా రైతులకు సాగునీరు విడుదల చేయలేకపోతున్నామని కోర్టు దృష్టికి తెచ్చారు. కర్ణాటక జలాశయాల్లో 76 శాతం నీటి నిల్వ ఉన్నప్పటికీ, (మిగతా 2లో)

# ఆస్తుల జప్తు కేసులో రాహుల్‌కు ఊరట

**అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే**

**టీ మీడియ , ఆగస్ట్ 17, ఢిల్లీ బ్యూరో :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కేసులో సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) లేదా ఇతర దర్యాప్తు సంస్థలు అలహాబాద్ హైకోర్టులో ఎలాంటి నివేదికను సమర్పించకుండా ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ కేసులో ఆగస్టు 20న విచారణ చేపట్టవద్దని, తదుపరి విచారణ పూర్తయ్యే వరకు దానిని వాయిదా వేయాలని అలహాబాద్ హైకోర్టును ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త ఎస్ విఘ్నేశ్ శిశిర్‌కు నోటీసులు జారీ చేసింది.

**అసలు వివాదం ఏంటి?**

రాహుల్ గాంధీ తనకు తెలిసిన ఆదాయ వనరులతో పోలిస్తే అధికంగా ఆస్తులు కలిగి ఉన్నారంటూ ఎస్ విఘ్నేశ్ శిశిర్ ఆరోపణలు



చేశారు. దీనిపై రాహుల్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపైనా దర్యాప్తు జరపాలని కోరుతూ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన అలహాబాద్ హైకోర్టు మే నెలలో సీబీఐ, ఈడీకి ఈ ఆరోపణలను పరిశీలించి, ధ్రువీకరించాలని ఆదేశించింది. దర్యాప్తు పురోగతిని తమకు తెలియజేయాలని సూచించింది. దీనిని సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అంతేకాకుండా ఈ కేసు విచారణను అలహాబాద్ హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని మరో పిటిషన్ కూడా దాఖలు చేశారు.

**'ఆధారాలు లేని వేధింపు చర్య'**

సుప్రీంకోర్టులో రాహుల్ గాంధీ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. హైకోర్టులో కొనసాగుతున్న ప్రక్రియ చట్టపరమైన (మిగతా 2లో)

# సత్వర న్యాయస్థానం ద్వారా విచారణ



- కుటుంబానికి అన్ని విధాల అండ
- కుటుంబానికి ఉద్యోగం, పిల్లల విద్య, ఇంటి స్థలం
- నవీన్ కుటుంబాన్ని పరామర్శించిన పీసీసీఎఫ్

**టీ మీడియా,ఆగస్ట్17,సింగరేణి(కారేపల్లి):**
ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ మృతి కేసును సత్వర న్యాయస్థానం ద్వారా విచారణ జరిపించి దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్) సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం కారేపల్లి మండలం వెంకిట్యాతండాలో నవీన్ కుటుంబాన్ని పీసీసీఎఫ్ సంజయ్ కుమార్,సీసీఎఫ్ భీమా నాయక్‌లు పరామర్శించారు.నవీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.నవీన్ కుటుంబానికి అటవీ శాఖ నిరంతరం అండగా ఉంటుందని,శాఖాపరంగా అందాల్సిన అన్ని ప్రయోజనాలను త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా పీసీసీఎఫ్ సంజయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎఫ్‌బీవో నవీన్ మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందన్నారు.బాధ్యతాయుతంగా,నిజాయితీగా విధులు నిర్వహించే అధికారిని అటవీ శాఖ కోల్పోవడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు.విద్యుద్ఘాతం జరిగిన సమయంలో సాధారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని,అలాంటి సందర్భంలో సంబంధిత సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరాను నిలిపివేసి,లైన్‌ను పూర్తిగా పరిశీలించి క్లియర్ చేసిన తర్వాతనే తిరిగి సరఫరాను పునరుద్ధరించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ వ్యవహారంలో కొంత నిర్లక్ష్యం జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని,విషయాన్ని విద్యుత్ శాఖ సీఎండీ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపడతామన్నారు.అటవీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే అధికారుల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.అటవీ అధికారులకు ఆయుధాలు అందించే అంశంపై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు.నవీన్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని పీసీసీఎఫ్ భరోసా ఇచ్చారు.కుటుంబంలో అర్హులైన వారికి ఉద్యోగం,పిల్లల విద్యకు సహాయం,ఇంటి స్థలం తదితర సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.శాఖాపరంగా కుటుంబానికి అందాల్సిన ప్రయోజనాలు ఆలస్యం కాకుండా త్వరగా అందేలా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో అనూజ్ అగ్రవాల్,ఎఫ్‌డీవో భవాని శంకర్‌తో పాటు పలువురు అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- 18, 19 తేదీల్లో రాష్ట్రవ్యాప్త సమ్మె
- ఎంపీఓకు వినతిపత్రం

**టీ మీడియా,ఆగస్ట్17,సింగరేణి(కారేపల్లి):**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 18,19 తేదీల్లో చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో సింగరేణి మండల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొననున్నారు.ఈ మేరకు సోమవారం సింగరేణి మండల పంచాయతీ అధికారికి తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగులు,కార్మికుల సంఘం(సీఐటీయూ అనుబంధం)ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కె. నరేంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగులు,కార్మికుల సంఘం (సీఐటీయూ అనుబంధం) మండల కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు,బోళ్ల కొమరయ్య,పాలిక తిరపయ్య,యాదగిరి,ఉపేందర్,అచ్చయ్య,ఆధర్ల శ్రీను,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన మహిళకు మూడెకరాల భూమి అప్పగింత

**టీ మీడియా,ఆగస్ట్17,సింగరేణి(కారేపల్లి):**
ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న భూ వివాదానికి న్యాయస్థానం ఆదేశాలతో తెరపడింది.సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలోని సర్వే నంబరు 548/37/5/4లో ఉన్న మూడెకరాల భూమిని గిరిజన మహిళ బానోతు లక్ష్మికి రెవెన్యూ,పోలీస్,సర్వే శాఖల అధికారులు సమక్షంలో అప్పగించారు.అధికారులు భూమిని సర్వే చేసి హద్దులను నిర్ధారించి,పంచనామా నిర్వహించిన అనంతరం లక్ష్మికి స్వాధీనం చేశారు.ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్‌టీఆర్ నంబరు 07/2023–ఎస్ఎన్‌జీఆర్,తేదీ 16–08–2024,ఖమ్మం అదనపు విజిలెంట్,ప్రభుత్వ భూముల న్యాయస్థానం సీఎంఏ నంబరు 1/2025,తేదీ 25–07–2026 ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టారు.

**హద్దులు నిర్ణయించి భూమి అప్పగింత**

సింగరేణి తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు,సర్వే శాఖ సిబ్బంది భూమిని పరిశీలించి కొలతలు నిర్వహించారు.సర్వే శాఖ డీఐ ధర్మారావు, సిబ్బంది భూమి హద్దులను గుర్తించి హద్దురాళ్లు ఏర్పాటు చేశారు.అనంతరం రెవెన్యూ,పోలీస్ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి మూడెకరాల భూమిని బానోతు లక్ష్మికి స్వాధీనపరిచారు.



**పోలీసుల బందోబస్తు**

భూమి అప్పగింత సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సింగరేణి సీఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కారేపల్లి ఎస్ఐ గోపితో పాటు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.రెవెన్యూ, పోలీస్,సర్వే శాఖల సమన్వయంతో న్యాయస్థానం ఆదేశాలను శాంతియుతంగా అమలు చేశారు.

**భూమిలో సాగుకు శ్రీకారం**

అధికారులు భూమిని అప్పగించిన అనంతరం బానోతు లక్ష్మి భూమిని స్వాధీనంలోకి తీసుకుని సాగు ప్రారంభించారు.ట్రాక్టర్‌తో భూమిని దున్నించి జొన్నలు,సజ్జలు తదితర పంటలను విత్తడంతో పాటు పామాయిల్ మొక్కలను నాటారు.భూమి తిరిగి తమ స్వాధీనంలోకి వచ్చిన సందర్భంగా కుటుంబ సభ్యులు తమ కులదైవానికి మొక్కులు చెల్లించుకున్నారు.ఎన్నో ఏళ్లుగా భూమి కోసం న్యాయపోరాటం సాగించామని,చివరకు న్యాయస్థానం ఆదేశాలతో తమకు భూమి దక్కడం సంతోషంగా ఉందని బానోతు లక్ష్మి కుటుంబ సభ్యులు తెలిపారు.న్యాయస్థానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని,వివాదాలకు దూరంగా ఉంటూ చట్టబద్ధంగా పోరాడితే న్యాయం జరుగుతుందనే విశ్వాసం మరింత పెరిగిందన్నారు.భూమిని తమకు అప్పగించేందుకు చర్యలు చేపట్టిన రెవెన్యూ, పోలీస్,సర్వే శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కావేరీ నదీ జలాల వివాదం

(మొదటి పేజీ తరువాయి)

ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం రావాల్సిన 64 టీఎంసీలకు గాను కేవలం 14 టీఎంసీల నీరు మాత్రమే అందిందని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని కర్ణాటక తన వద్దే ఉంచుకోకూడదని, వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ దామాషా ప్రకారం తమిళనాడుకు దక్కాల్సిన వాటా నీటిని విడుదల చేయాలని కోరారు.

**ప్రవాహం పెరిగింది.. నిబంధనలు ఉల్లంఘించలేదు**

కర్ణాటక తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ వాదనలు వినిపిస్తూ.. కావేరీ పరీవాహక ప్రాంతంలో తీవ్ర నీటి ఎద్దడి ఉందని, జలాశయాల్లో భారీగా నీటి కొరత నెలకొందని పేర్కొన్నారు. సి డబ్ల్యూ ఎం ఏ అన్ని పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఆదేశాలు జారీ చేసిందన్నారు. మొదటి ఆదేశం ప్రకారం బిలిగుండులు వద్ద 3,500 క్యూసెక్కుల ప్రవాహాన్ని నిర్ధారించాల్సి ఉండగా, తొలినాళ్లలో తక్కువగా ఉన్నప్పటికీ ఆ తర్వాత లభ్యత గణనీయంగా పెరిగిందని తెలిపారు.

తాజా 12,000 క్యూసెక్కుల నీరు బిలిగుండులు చేరుకోవడానికి సుమారు 48 గంటల సమయం పడుతుందని, ఈరోజు ఉదయం 8 గంటల సమయానికి ప్రవాహం 12,607 క్యూసెక్కులకు చేరి సి డబ్ల్యూ ఎం ఏ నిర్దేశించిన స్థాయిని దాటిందని వివరించారు. గేట్లు తెరిచి నిర్దేశిత ప్రవాహాన్ని కొనసాగిస్తున్నామని, తమిళనాడు చేస్తున్న నిబంధనల ఉల్లంఘన ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు.ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. సి డబ్ల్యూ ఎం ఏ ఆదేశాలను కర్ణాటక యథాతథంగా అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పింది.

## ఆస్తుల జప్తు కేసులో రాహుల్‌కు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఆధారాలు లేని వేధింపు చర్యగా మారిందని ఆరోపించారు. ఫిర్యాదుదారుడికి ఈ విధంగా రిట్ పిటిషన్ దాఖలు చేసే అర్హత ఏంటని ప్రశ్నించారు. ఇదే వ్యక్తి పదేపదే రాహుల్ గాంధీపై చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సిబల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సీబీఐ ఇప్పటివరకు ఫిర్యాదును పరిశీలించడం మినహా పెద్దగా ఏమీ చేయలేదని పేర్కొన్నారు.

దర్యాప్తు సంస్థల పాత్రపై సుప్రీంకోర్టు కూడా కీలక ప్రశ్నలు సంధించింది. సీబీఐకి దర్యాప్తు చేయడానికి ప్రత్యేకంగా కోర్టు ఆదేశాలు అవసరమా? అని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బాగ్చీ మాట్లాడుతూ, నేరం జరిగితే దర్యాప్తు సంస్థలు తమ అధికార పరిధిలో స్వయంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించారు.

# సాగు నీటి కష్టాలు

- ఎస్ఐ కాళ్లపై పడ్డ రైతన్న

**టీ మీడియ , ఆగస్ట్ 17, వైరా:**
కాంగ్రెస్ సర్కార్ హయాంలో రైతుల సాగునీటి కష్టాలు ఎలా ఉన్నాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఓ వైపు ఆలస్యంగా కురిసిన వర్షాలు.. మరోవైపు చాలీ చాలని సాగునీటితో రైతన్న పడుతున్న ఇబ్బందులు ఎలా ఉన్నాయో తెలిపే వీడియో ఇది. రైతులు యూరియా కోసం, సాగు నీటి కోసం అధికారుల కాళ్లు పట్టుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. తాజాగా ఓ రైతు నీళ్ల కోసం ఎస్సై కాళ్లు పట్టుకున్నారు.ఖమ్మం జిల్లా వైరా రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదల చేయాలని ఐబీ కార్యాలయం ముందు రైతులు నిరసన బాట పట్టారు. రిజర్వాయర్‌లో 17 అడుగుల నీరు ఉన్నప్పటికీ ఈ సర్కార్ సాగు నీరు విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళనలో పాల్గొన్న రైతులను పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఓ అన్నదాత తమ నిరసనను అడ్డుకోవడానికి వచ్చిన ఎస్సై కాళ్లపై పడి నీటిని విడుదల చేయించాలని వేడుకున్నారు.రాష్ట్రంలో రైతన్నల పరిస్థితి ఎలా ఉందో చెప్పే ఈ దృశ్యం రైతుల పట్ల రేవంత్ సర్కార్ నిర్లక్ష్యవైఖరి కండ్లకు కట్టినట్టు చూపిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



# రైతు--కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- సంయుక్త కిసాన్ మోర్చా

**టీ మీడియా, ఆగస్టు 17,దమ్మపేట :**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కెఎం) నాయకులు డిమాండ్ చేశారు. అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్, యూరోపియన్ దేశాలతో కేంద్ర ప్రభుత్వం చేసుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ప్రభావంతో దేశంలోని రైతులు, శ్రామిక ప్రజలు మరిన్ని సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్‌కేఎం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న వ్యవసాయ, ఆర్థిక, సామాజిక సమస్యలపై డిమాండ్ల చార్టర్‌తో కూడిన వినతిపత్రాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌కేఎం నాయకులు అమర్లపూడి రాము, దొడ్డ లక్ష్మీనారాయణ, సుంకిపాక ధర్మ, గోకినపల్లి ప్రభాకర్, మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక రైతు ఉద్యమం సందర్భంగా 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంఎస్‌పీకి చట్టబద్ధత, సమగ్ర రైతు రుణమాఫీ, విద్యుత్ ప్రైవేటీకరణను అడ్డుకోవడం, రైతులు--వ్యవసాయ కూలీల సమస్యలకు శాశ్వత పరిష్కారం వంటి ప్రధాన డిమాండ్లపై కేంద్రం తక్షణం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరి కిషోర్, పండూరి వీరబాబు, చిరంజీవి, కురసం ముత్యాలరావు, చెన్నారావు, కేశవరావు, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, సోయం నాగేశ్వరావు, సోయం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# బోసిపోయిన ప్రజావాణి

- గంటసేపు ఆలస్యంగా ప్రారంభం
- కేవలం నాలుగే అప్లికేషన్లు దాఖలు

**టీ మీడియా, ఆగస్టు 17,భద్రాచలం:**
భద్రాచలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజాదరణ లేక బోసిపోయింది. అధికారుల నిర్లక్ష్యం, సరైన ప్రచారం లేకపోవడంతో ప్రజలు రాక ఈ కార్యక్రమం వెలవెలబోయింది. ?సమస్యల పరిష్కారం కోసం ఉదయం 10:00 గంటలకే ప్రారంభం కావాల్సిన ప్రజావాణి అధికారుల ఆలస్యం కారణంగా 11:00 గంటలకు ప్రారంభమైంది. ?మరోవైపు ప్రజావాణి నిర్వహణపై భద్రాచలంలో ఎలాంటి ముందస్తు ప్రచారం కల్పించక పోవడంతో ప్రజలకు సమాచారం లేకుండా పోయింది. ప్రజలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు రాకపోవడంతో రోజంతా కలిపి కేవలం నాలుగు వినతి పత్రాలు (అప్లికేషన్లు) మాత్రమే అధికారులకు అందాయి. అధికారుల సమయపాలన రాహిత్యం, ప్రజావాణిపై సమాచార లోపం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్దిష్ట సమయానికి ప్రారంభించేలా, విస్తృత ప్రచారం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# 2027 డిసెంబర్ లోపు ఉస్మానియా, టిమ్స్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులకు తీసిపోని విధంగా ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వహిస్తామన్న రేవంత్ రెడ్డి, టిమ్స్?కు వచ్చే రోగులకు ఆహారం, ఇతర వసతులు కల్పిస్తున్నామన్నారు. రోగులతో పాటు వచ్చే బంధువులకు ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు.

**పగటి వేషగాళ్లలా బీఆర్ఎస్ నేతలు**

బీఆర్ఎస్ నేతలు పగటి వేషగాళ్ల మాదిరిగా తయారై హడావుడి చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము టిమ్స్? ఆస్పత్రిని ప్రారంభిస్తామనేలోపే ఇక్కడికి వచ్చి హడావుడి చేస్తున్నారన్నారు. ఇక్కడికి వచ్చి టిమ్స్?ను పరిశీలించి ఇది వాళ్లే కట్టామంటున్నారన్నారు. ఈ సందర్భంగా సనత్? నగర్ ఎమ్మెల్యే తీరుపై సీఎం ఛలోక్తులు విసిరారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో సర్జరీలు చేసే డాక్టర్లకు ఇన్సెంటివ్స్? ఇస్తామన్నారు. పేదలకు విశ్వాసం కలిగిస్తే మన జన్మసార్థకం అయినట్లేనన్నారు. విద్యార్థులకు ఉచిత విద్య, సాంకేతిక నైపుణ్యం అందిస్తే వాళ్లే బతుకుతారు. ఎవరూ ఇష్టంతో సంక్షేమ పథకాలు తీసుకోరు, కష్టం వస్తేనే తీసుకుంటారన్నారు. ప్రజలు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడేలా విధానాలు అమలు చేస్తే సంక్షేమ పథకాలు కోరుకోరన్నారు.

# విజయవాడ రైల్వేలో అక్రమాల అనకొండలు

(మొదటి పేజీ తరువాయి)

గత కొంత కాలంగా సీబీఐకి నేరుగా ఫిర్యాదులు వెళుతున్నాయి. డివిజన్ పరిధిలో ఆధునికీకరిస్తున్న అమృత్ భారత్ రైల్వేస్టేషన్ల ఇంజినీరింగ్ పనుల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ సీబీఐకి ఫిర్యాదులు గత కొంత కాలంగా అందాయి. ఇటీవల ప్రారంభించిన రాయనపాడు రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను రూ.150 కోట్లతో చేపట్టారు. ఈ పనుల్లో భారీగా అక్రమాలు జరిగినట్టు సీబీఐకి ఫిర్యాదులు వెళ్లాయి. దీనిపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది.టెక్నికల్ నుంచి నాన్‌టెక్నికల్‌కు వెళ్లేందుకు 300–400 మంది ఉద్యోగులకు విజయవాడ రైల్వే ఆసుపత్రిలో గత కొన్నేళ్లలో మెడికల్ అన్‌ఫిట్ ధ్రువీకరణ పత్రాలు జారీ అయినట్టు తెలుస్తోంది. దీనిపైనా సీబీఐ లోతుగా దర్యాప్తు చేస్తోంది. లోకో పైలట్లు, గార్డులు, టెక్నికల్ స్టాఫ్‌నకు ఈ అన్‌ఫిట్ పత్రాలను జారీ చేసి రూ.10 కోట్ల వరకూ స్కాం చేసినట్టు సమాచారం. 4 నెలల క్రితం విజయవాడ రైల్వే ఆసుపత్రిలో ఒక వైద్యుడిని సీబీఐ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

**రైల్వే స్క్రాప్ డిపోలో అవకతవకలు**

రాయనపాడులోని రైల్వే స్క్రాప్ డిపోలోనూ భారీగా అవకతవకలు జరుగుతున్నట్టు సీబీఐకి ఫిర్యాదులు వెళ్లాయి. విజయవాడ డివిజన్ పరిధిలోని తుక్కు మొత్తం ఈ డిపోకు వస్తుంది. అన్ని రైల్వే కార్యాలయాల నుంచి ఇక్కడికి ఐరన్, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ పరికరాల తుక్కు వస్తుంది. వీటిలో భారీగా అక్రమాలు జరుగుతున్నట్టు ఫిర్యాదులున్నాయి. దీనిపైనా సీబీఐ విచారణ చేస్తోంది.రైల్వే శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మచిలీపట్నం, విజయవాడ కేంద్రంగా కిషోర్ అనే రైల్వే ఉద్యోగి రూ.5 కోట్ల వరకూ వసూళ్లు చేసినట్టు సమాచారం. విజయవాడ డీఆర్ఎం కార్యాలయం అధికారుల వద్ద పనిచేసే కొందరు కింది స్థాయి సిబ్బంది సహకారంతో ఈ దందాను కొనసాగించాడు. దీనిపైనా సీబీఐకి ఫిర్యాదులు అందడంతో ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా రైల్వే క్వార్టర్స్ కేటాయిస్తున్నారని పలువురు ఉద్యోగులు డీఆర్ఎంకు సైతం ఫిర్యాదు చేశారు.

# ప్రజావాణి నిర్వహణలో అలసత్వం

**⏭|అధికారుల తీరుపై అసంతృప్తి**

**⏭|సమయం దాటినా హాజరుకాని పలువురు అధికారులు**

**టీ మీడియా,ఆగస్ట్17,సింగరేణి(కారేపల్లి):**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సింగరేణి మండలంలో తొలిరోజే అధికారుల అలసత్వానికి అద్దం పట్టింది.సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి నిర్ణీత సమయానికి పలువురు శాఖల అధికారులు హాజరుకాకపోవడంతో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రజావాణికి ఉదయం నుంచే ప్రజలు తమ సమస్యలు,ఫిర్యాదులతో కార్యాలయానికి చేరుకోగా..ఉదయం 10 గంటలు దాటినా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి,వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన కార్యక్రమంలోనే అధికారులు సమయపాలన పాటించకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు.



**28 శాఖలు.. హాజరైంది 17 శాఖలే**

మండల స్థాయిలో వివిధ సమస్యలకు ఒకేచోట పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రజావాణికి 28 శాఖలను అనుసంధానం చేసింది.అయితే సోమవారం ఉదయం 11.30 గంటల సమయానికి కేవలం 17 శాఖల అధికారులు మాత్రమే హాజరైనట్లు తెలిసింది.మిగిలిన శాఖల అధికారులు గైర్హాజరు కావడం ప్రజావాణి నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.మరికొన్ని శాఖలకు సంబంధించిన ప్రధాన అధికారులు స్వయంగా హాజరుకాకుండా కిందిస్థాయి సిబ్బందిని పంపించి సరిపుచ్చినట్లు తెలుస్తోంది. సమస్యపై నిర్ణయం తీసుకునే స్థాయి అధికారి అందుబాటులో లేకపోతే ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు అక్కడికక్కడే స్పందన ఎలా లభిస్తుందనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

**మారుతున్న అధికారులు.. మారని తీరు..!**

మండలంలో వివిధ శాఖలకు అధికారులు మారుతున్నా ప్రజావాణి నిర్వహణలో మాత్రం ఆశించిన మార్పు కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు.తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే ఆశతో వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు అధికారులు అందుబాటులో లేకపోతే ప్రజావాణి నిర్వహణ ఉద్దేశమే దెబ్బతింటుందని పేర్కొంటున్నారు.ప్రజల సమస్యలను తెలుసుకుని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రజావాణి నిర్వహిస్తుంటే,క్షేత్రస్థాయిలో అధికారుల గైర్హాజరు,ఆలస్యంగా హాజరుకావడం,కిందిస్థాయి సిబ్బందిని పంపించడం వంటి పరిస్థితులు కొనసాగితే ప్రభుత్వ లక్ష్యం నీరుగారే ప్రమాదం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇకనైనా ప్రజావాణి నిర్వహణపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి,నిర్ణీత సమయానికి అన్ని శాఖల బాధ్యతాయుత అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని,ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదుకు జవాబుదారీతనం ఉండేలా పర్యవేక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# పాపన్న గౌడ్ విగ్రహా ఏర్పాటుకు పచ్చ జెండా

**⏭| కృతజ్ఞతలు తెలిపిన గౌడ సంఘశీ**

**టీ మీడియా, ఆగస్టు 17 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బహుజనుల హక్కులు ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుండటం హర్షణీయమని మండల గౌడ సంఘం నాయకులు తెలిపారు ఈ సందర్భంగా పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మండల గౌడ సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ నెల18వ తేదీ మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లోని సెక్రటేరియట్ దగ్గరలో జరగనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఆ విష్కరణ కార్యక్రమానికి పెబ్బేరు మండలంలోని గౌడ కులస్థులు బీసీ సంఘాల నాయకులు బహుజనులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పెబ్బేరు గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు సర్వయ్య గౌడ్ మండల గౌడ సంఘం నాయకులు నెల్లికొండ రామన్ గౌడ్ కాటమోని రాజశేఖర్ గౌడ్ భున్యాదిపురం సర్పంచ్ విజయ్ గౌడ్ కాటమోని బస్వరాజ్ గౌడ్ కాటమోని మోహన్ గౌడ్ సురగౌని రమేష్ గౌడ్ సురగౌని కిరణ్ కుమార్ గౌడ్ శ్రీరంగాపురం గౌడ సంఘ సభ్యులు వెంకటయ్య గౌడ్ బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్‌సీడీ పోర్టల్ అప్ డేట్ పై సమీక్ష

**టీ మీడియా,ఆగస్టు17 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని పి హెచ్ సి లో నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కార్యక్రమాల అమలును పరిశీలించేందుకు రాష్ట్ర ఎన్ సి డి కాన్సల్టేంట్ డా వస్సీ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మారుతి నందన్ పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు ఈ సందర్భంగా సిబ్బందితో ఎన్‌సీడీ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు ప్రధానంగా ఎన్‌సీడీ స్క్రీనింగ్ చికిత్స పొందుతున్న రోగుల వివరాలు రోగుల ఫాలోఅప్ ఎన్‌సీడీ పోర్టల్‌లో రోగుల వివరాల నమోదు డేటా అప్‌డేట్ వంటి అంశాలను సమీక్షించారు రాష్ట్ర ఎన్‌సీడీ కోఆర్డినేటర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు తక్కువ పనితీరు కనబరుస్తున్న ఆరోగ్య కేంద్రాలు వెంటనే ఈ నెలాఖరులోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి పనితీరును మెరుగుపరచాలని సూచించారు అలాగే ప్రతి ఎన్‌సీడీ రోగి వివరాలను ఎన్‌సీడీ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని స్క్రీనింగ్ నిర్ధారణ చికిత్స ఫాలోఅప్ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు ఎన్‌సీడీ మందుల వినియోగం నిల్వల వివరాలను ప్రతి నెలాఖరులోగా మెడికల్ ఆఫీసర్ లాగిన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు పోర్టల్‌లో డేటా నమోదు విషయంలో ఎలాంటి రోగి వివరాలు మిస్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ సి డి కో ఆర్డినేటర్ కొండ శ్రీనివాస్ మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్ హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ స్వరూపరాణి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ ఎఎన్ ఎంలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# రిటైర్మెంట్ డబ్బుల కోసం భర్తను

**⏭| రోకలిబండతో కొట్టి హత్య చేసిన భార్య**

**టీ మీడియ , ఆగస్ట్ 17, సిద్దిపేట :**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో దారుణం చోటు చేసుకుంది. రిటైర్మెంట్ డబ్బుల కోసం భర్తను భార్య రోకలిబండతో కొట్టి హతమార్చడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే..స్థానిక హనుమాన్ నగర్‌లో చెందిన వెంకటేశం–రాజమణి దంపతులు నివస్తున్నారు. వెంకటేశం ఆసిఫాబాద్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. రాజమణి ఏఎన్‌ఎంగా విధులు నిర్వర్తిస్తున్నది. అయితే ఈ నెలలో వెంకటేశం పదవీ విరమణ చేయాల్సి ఉండగా, రిటైర్మెంట్ డబ్బులు, ఆస్తి విషయంలో దంపతులు గొడవపడ్డారు. ఈ గొడవ పెద్దదిగా మారడంతో ఆగ్రహించిన రాజమణి భర్తను రోకలిబండతో కొట్టి దారుణంగా హతమార్చింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రాజమణిని అదుపులోకి తీసుకున్నారు.



# చిన్నారికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు

**టీ మీడియా, ఆగస్టు 18 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన అనుష రవిబాబు గౌడ్ దంపతుల కూతురు చతుర్వేద గత మూడు సంవత్సరాలుగా కూచిపూడి నృత్యం లో శిక్షణ తీసుకుంటు ఈ నెల 16న హైదరాబాద్ లోని రాజరాజేశ్వరి గార్డెన్లో అద్వైత్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ప్రోగ్రాంలో అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకుంది చిన్నారి ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు చిన్నారి చతుర్వేదకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ప్రశంసా పత్రం మెడల్ అందజేశారు చతుర్వేద ప్రస్తుతం స్థానిక మాస్టర్ మైండ్స్ హైస్కూల్లో నాలుగో తరగతి చదువుతుంది.ఈ సందర్భంగా చిన్నారి చతుర్వేద గౌడ్ ను తల్లిదండ్రులను బంధుమిత్రులు స్థానిక నాయకులు పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు




# కారేపల్లి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి




**⏭|పిహెచ్సి ని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి**

**⏭|హైస్కూల్,జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడలు నిర్మించాలి**

**⏭|ప్రజావాణిలో సీపీఐ(ఎం) నేతల వినతి**

**టీ మీడియా,ఆగస్ట్17,సింగరేణి(కారేపల్లి):**
ఏజెన్సీ మండలమైన సింగరేణిలో ప్రజలకు మెరుగైన విద్య,వైద్యం,రవాణా,మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమంలో సీపీఐ(ఎం) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో పలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కె.నరేంద్ర మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 41 గ్రామ పంచాయతీలు,86 శివారు గ్రామాలు ఉండగా సుమారు 70 వేల మంది జనాభా నివసిస్తున్నారని తెలిపారు.ఇంత పెద్ద జనాభా ఉన్నప్పటికీ ప్రజలకు అవసరమైన వైద్య,విద్య,రవాణా సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేసి 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు.మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అవసరమైన వైద్యులు,సిబ్బందిని నియమించడంతో పాటు ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.మండల విస్తీర్ణం,జనాభాను దృష్టిలో పెట్టుకొని మరో ప్రాంతంలో కొత్త ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం ఖాళీగా ఉన్న మహిళా వైద్యురాలు,ఫార్మసిస్ట్,సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్,ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడలు నిర్మించాలని కోరారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన చోట వంట షెడ్లు నిర్మించాలని,ఎస్సీ,బీసీ హాస్టళ్లకు సొంత భవనాలు మంజూరు చేసి విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని కోరారు.అలాగే మాణిక్యారం నుంచి మోట్లగూడెం వరకు మెటల్ వేసి అసంపూర్తిగా వదిలేసిన బీటీ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.మండలంలోని అన్ని గ్రామాలు,శివారు ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం అందేలా ఆర్టీసీ బస్సులను నడపాలని కోరారు.ఏజెన్సీ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజావాణిలో సమర్పించిన సమస్యలపై అధికారులు కేవలం వినతిపత్రాలు స్వీకరించడానికే పరిమితం కాకుండా,సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు వజ్జా మారావు,కొండబోయిన ఉమావతి, యనమనగండ్ల రవి,ముండ్ల ఏకాంబరం, కేసగాని ఉపేందర్, రేగళ్ల మంగయ్య,గంగా ధరణి,ఉపేందర్,భాగం వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో భక్తులపై తెగిపడ్డ కరెంటు తీగ



**⏭|తొక్కిసలాటలో ఏడుగురు దుర్మరణం..**

**టీ మీడియ , ఆగస్ట్ 17, ఢిల్లీ బ్యూరో :**
శ్రావణ సోమవారం కావడంతో ఆ ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. అదే సమయంలో కరెంటు వైర్ తెగిపడటంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. దాంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. పలువురికి గాయాలయ్యాయి. బీహార్ రాష్ట్రం లఖిసరాయ్ జిల్లా లోని అశోక్‌ధామ్ ఆలయం లో ఈ విషాద ఘటన జరిగింది. శ్రావణమాసం తొలి సోమవారం కావడంతో లఖిసరాయ్‌లోని ప్రముఖ శైవక్షేత్రం అయిన అశోక్‌ధామ్‌కు భక్తులు పోటెత్తారు. అయితే అనూహ్యంగా భక్తులపై కరెంటు వైర్ తెగిపడి విషాదానికి దారితీసింది. ఈ ఘటనలో గాయపడినవారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది. కాగా ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# కార్మికుల సమస్యల పరిష్కారమే బీఎంఎస్ లక్ష్యం

● బీఎంఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నారాయణ, రాఘవరావు



**టీ మీడియా, ఆగస్టు 17, ఖమ్మం:** కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ నిరంతరం పోరాటం చేస్తోందని ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోరెంట్ల నారాయణ, యార్లగడ్డ రాఘవరావు తెలిపారు.సోమవారం డిమాండ్స్ డే సందర్భంగా బీఎంఎస్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నిర్వహించిన ధర్నాలో నాయకులు, వివిధ అనుబంధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, కార్యకర్తలు పాల్గొని కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్మికుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా నారాయణ, రాఘవరావు మాట్లాడారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే దేశ ప్రగతి మరింత బలపడుతుందని పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా కార్మికులకు మెరుగైన వేతనాలు, సామాజిక భద్రత, వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చ ఏశారు. కార్మికుల కనీస వేతనాన్ని నెలకు 30 వేలకు పెంచాలని, ఈఎస్ఐసీ వేతన పరిమితిని 21 వేల నుంచి 42 వేలకు పెంచాలన్నారు. ఈపీఎఫ్ వేతన పరిమితిని 15 వేల నుంచి 30 వేలకు పెంచాలని, బోనస్‌కు సంబంధించిన వేతన పరిమితిని18 వేలకు పెంచాలని సూచించారు. బోనస్ అర్హతకు సంబంధించిన వేతన పరిమితిని 42,000కు పెంచాలని, కార్మికుల కనీస పెన్షన్‌ను 7500కు పెంచడంతో పాటు కరువు భత్యం, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నిబంధనలను తొలగించి, కార్మికుల హక్కులకు రక్షణ కల్పించే విధంగా లేబర్ కోడ్‌లను అమలు చేయాలని, గ్రాట్యుటీ పరిమితిని 40 లక్షలకు పెంచాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో వారానికి ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన ఈ డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తోడుపునూరి రవీందర్, రాయల సీతయ్య, తోట పున్నారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేణుగోపాల్ రావు, జాయింట్ సెక్రెటరీలు కామని వెంకటేశ్వర రావు,మిక్కిలినేని సునీల్,కార్తీక్ మాధవి, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 15 దరఖాస్తులు




**టీ మీడియా, ఆగస్టు 17, కూసుమంచి:** కూసుమంచి మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమం కి స్పందన లభించింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ఫిర్యాదులను అందజేశారు. మండలం మొత్తంగా ప్రజల నుండి మొత్తం 15 దరఖాస్తులు వివిధ సమస్యల కొరకు అందాయని కూసుమంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాటిపాముల జస్వంత్ కుమార్ తెలిపారు. మండల రెవెన్యూ శాఖకు సంబంధించినవి 9, విద్యాశాఖ కి 2, మండల పంచాయతీ కి సంబంధించి 2, ఎం పి డి ఓ కి సంబంధించినది 1, దరఖాస్తు రాగా ఉద్యానవన శాఖకు సంబంధించిన 1, దరఖాస్తు ప్రజల నుండి అందాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో తాటిపాముల జస్వంత్ కుమార్ ,తహసిల్దార్ సైదులు, ఎం పి ఓ హనుమంతరావు, వ్యవసాయ అధికారి వాణి, వైద్యాధికారి సాయికుమార్, విద్యాశాఖ అధికారి వీరస్వామి, పశువైద్యాధికారి రాజశేఖర్, హౌసింగ్ ఏఈ వెంకటేష్ , మండల ఏ ఈ బాలాజీ, ఆర్ అండ్ బి ఏ ఈ పృథ్విరాజ్ , ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ప్రదీప్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దిన కర్మకు హాజరైన చిన్నారెడ్డి



**టీ మీడియా,ఆగస్టు18 ,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేర్ పట్టణ కేంద్రం లో నారాయణ రెడ్డి దశదిన కర్మకు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులకు మనోధైర్యంతో వుండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ సర్పంచులు కురుమన్న విజయ్ గౌడ్ మన్యం సీనియర్ నాయకులు సహదేవుడు ఎల్లారెడ్డి ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

● జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ



**టీ మీడియా, ఆగస్టు 17, ఖమ్మం :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు అని నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న మచ్చలేని నాయకుడని,తుమ్మల నాగేశ్వరరావు పై అసత్య ప్రచారం ఆకాశంలో ఉమ్మి వేసిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు. అదే విధంగా ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలానికి గోదావరి జలాలు తీసుకొచ్చారని,వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణ, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం,ఇంటిగ్రేటెడ్ స్కూలు చెప్పుకొంటూ పోతే కోకొల్లలని అన్నారు ఇప్పటికైనా అవాకులు చెవాకులు మాని అభివృద్ధికి సహకరించాలని అన్నారు.అదే విధంగా ప్రజాపాలన గావిస్తున్న ప్రజా ప్రభుత్వ రథ సారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు సహచర మంత్రి వర్గ సహచరులతో కలిసి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ పువ్వాడ అజయ్ కుమార్ అరాచకాలు,కబ్జాలకు బ్రాండ్ అంబాసిడర్ అని ఎద్దేవా చేశారు,శుద్ధపూస మాటలు మనాలని హితవు పలికారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ రాజకీయ విమర్శలు సహజం కాని వ్యక్తి దూషణలు దిగటం సరికాదని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కె కె సి అధ్యక్షులు విప్లవ కుమార్,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు గాదె ఝాన్సీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నైపుణ్యాల పెంపే లక్ష్యం



● ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు

**టీ మీడియా,ఆగస్టు 17,ఆళ్లపల్లి :** ఆళ్లపల్లి మండల పరిధిలోని మైలారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు రూపొందించిన ‘ఉద్దీపకం – 3’ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు విద్యార్థులకు ఈ అభ్యాస దీపికలను అందజేశారు. గిరిజన విద్యారంగానికి పివో బి. రాహుల్ వినూత్న శ్రీకారంఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు మాట్లాడుతూ... భద్రాచలం గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఐఏఎస్ గిరిజన విద్యార్థుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థుల అవసరాలను, వారి నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పునాది అభ్యాస సామర్థ్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో ‘ఉద్దీపకం – 3’ విద్యా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. గిరిజన విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో స్పష్టంగా చదవడం మరియు రాయడం సులభంగా అలవడేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు.గణిత ప్రాథమిక అంశాలతో పాటు విద్యార్థులలో సృజనాత్మక ఆలోచన, తార్కిక పరిజ్ఞానం మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించే అభ్యాసాలను పొందు పరిచారు. ఉపాధ్యాయులకు బోధించడం సులభంగా ఉండేలా, విద్యార్థులు ఆసక్తిగా, భాగస్వామ్యంతో నేర్చుకునేలా అనువైన పాఠ్యప్రణాళికలు, కృత్యాలు ఇందులో చేర్చారు.గిరిజన బిడ్డలు నాణ్యమైన విద్యను అందుకుని, వర్తమాన పోటీ ప్రపంచంలో ముందంజలో నిలవాలనే సంకల్పంతో తీసుకున్న ఈ వినూత్న చర్య తెలంగాణ విద్యా రంగంలోనే ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా నిలుస్తుందని విద్యావేత్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు జి. కుమార్ రాజా, ఎస్‌సిఆర్‌పి నెహ్రూతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

● లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేత



**టీ మీడియా, ఆగస్టు 18 పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని అర్హులైన పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన గోవుల పద్మ 12వ వార్డుకు చెందిన ఇటిక్యాల జ్యోతి రవి ల ఇందిరమ్మ ఇళ్లకు ఆయన భూమి పూజ చేశారు అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అధికారిక ప్రొసీడింగ్ పత్రాలను ఛైర్మన్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డిస్థానిక కౌన్సిలర్ జములమ్మ పట్టణ అధ్యక్షులు కొంతం దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు యాదవ్ మోతే రాములు సురేందర్ గౌడ్ యుగంధర్ రెడ్డి రణధీర్ రెడ్డి పెద్ద రాముడు రజక నరసింహ గోపాల్ నాయక్ ఠాగూర్ స్కూల్ కాసిం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ లలో సదుపాయాలు కల్పించాలి

**టీ మీడియా, ఆగస్టు 16, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ ఒకటో వార్డులో ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, స్ట్రీట్ లైట్లు, ప్రహరీ గోడ లేకపోవడం వంటి సమస్యలను తెలిపారు. ఈ విషయాన్నిపుర కమిషనర్ మురళీకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.2019లో ప్రారంభమైన ఇళ్ల నిర్మాణం 2022లో పూర్తయినా, కేటాయింపులో జాప్యం కారణంగా ఆస్తులు దెబ్బతిన్నాయన్నారు.
2023లో ఎమ్మెల్యే గడ్డం వివేక్ రూ.27 లక్షలు మంజూరు చేయించి మరమ్మతులు చేయించారని, 2025లో లబ్ధిదారులకు ఇళ్లు



అందజేశామని తెలిపారు. మిగిలిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి



⏭| జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**టీ మీడియా, ఆగస్టు 17, ఖమ్మం:**
ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికార్యక్రమంలోజిల్లాకలెక్టర్,అదనపుకలెక ్టర్లుడాక్టర్పి.శ్రీజ,పి.శ్రీనివాసరెడ్డిలతోకలిసిప్రజలఅ ర్జీలనుస్వీకరించారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామానికి చెందిన చౌడవరపు దుర్గమ్మ తన కుమారుడు తనను అనేక బాధలు పెడుతున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం ఓబులరావు బంజర గ్రామానికి చెందిన భూక్యా మురళీ తాను శారీరకంగా దివ్యాంగుడినని తాను డిగ్రీ బీకాం కంప్యూటర్ చదివానని తనకు ఏదైనా ప్రభుత్వ శాఖలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమకు నాలుగు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎస్ ఈ మిషన్ భగీరథకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన కే. ఉపేందర్ తాను రెండు సంవత్సరాలుగా ర్యాపిడో బైక్ నడుపుకుంటున్నాని, ఎస్సీ కార్పొరేషన్ లో ఆటో కొరకు దరఖాస్తు చేసుకున్నానని చాలా పేదరికంలో ఉన్నానని తనకు ఆటో ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మార్క్ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలి



⏭| కలెక్టరు సిపిఐ వినతి

**టీ మీడియా, ఆగస్టు 17, ఖమ్మం :**
మార్క్ఫెడ్ ద్వారా ఈ ఏడాది పెసలను కొనుగోలు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టర్ దివాకర టిఎస్కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో 35వేల ఎకరాల్లో పెసర పంట సాగు చేశారని పంట చేతికి వచ్చే సమయం ఆసన్నం కావడంతో మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గతేడాది మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని మద్దతు ధర రూ. 8460 ఉండగా ప్రైవేట వ్యాపారులు క్వింటా నాలుగైదు వేలకు మించి కొనుగోలు చేయలేదని బాబు తెలిపారు.
ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా పెసర పంట అధికంగా సాగు చేశారని ఆయన తెలిపారు. గతం కంటే సాగు పెరిగిందన్నారు. ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ పెసర సాగు చేసి అదే భూముల్లో రబీలో మొక్కజొన్న సాగు చేయడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం మార్క్ఫెడ్ను రంగంలోకి దించి కొనుగోలు చేయాలని ఆయన కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు ఉన్నారు.

# యస్.బి.ఐ.టి లో ఓరియన్‌టేషన్ ప్రోగ్రాం



● ఆలోచింపచేసిన గరికపాటి సలహాలు సూచనలు

**టీ మీడియా, ఆగస్టు 17, ఖమ్మం:**
గురువులను, తల్లిదండ్రులను గౌరవించటం విద్యార్థులు అలవరుచకోవాలని పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహాసహస్ర అవధాని గరికపాటి నరసింహారావు తెలిపారు. సోమవారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించిన మొదటి సంవత్సర విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రాంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న గరికపాటి తల్లిదండ్రులు మరియు గురువుల ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు ఫోన్లు, టెలివిజన్ వంటి వ్యాపకాలు మాని వారంలో 2 రోజులు డిజిటల్ ఉపవాసం అలవర్చుకోవడం ద్వారా విద్యపై దృష్టిని కేంద్రీకరించగలమని వెల్లడించారు. మోయలేని భారం వల్లనే ఒత్తిడి పెరుగుతుందన్నారు. గురువులతో చర్చించడంతో ఎలాంటి ఒత్తిడినైనా జయించవచ్చని వారు తెలిపారు. విద్యను అభ్యసిస్తూనే దేశ అభివృద్ధి గురించి ఆలోచించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గరికపాటి విద్యార్థులతో ముఖాముఖి చర్చించి వారితో ప్రశ్నోత్తరాలలో పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యస్.బి.ఐ.టి. లో ఉన్నత మైన విద్యా ప్రమాణాలు పాటించటంతో పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించటంలో నిర్విరామంగా కృషి చేస్తున్నామని, కళాశాల పొందిన న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ మరియు యు.జి.సి అటానమస్ హోదా దీనికి నిదర్శనం అని, ఈ విద్యా సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 100 శాతం అడ్మిషన్‌లు కలిగిన కళాశాలగా నిలవటం ఎంతో గర్వనీయమని ఇది మా కళాశాలపై భాద్యతను పెంచిందని, తల్లిదండ్రుల నమ్మకానికి అనుగుణంగా విద్యార్థులు అభివృద్ధి చేందేందుకు తాము సాయశక్తుల కృషి చేస్తామని వెల్లడించారు. మన దేశంలో ఏటా 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేస్తుండగా కేవలం 1.5 లక్షల మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారని మిగిలిన వారు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, ఈ పరిణామాలకు అనుగుణంగా మా విద్యార్థులకు కోడింగ్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ మొదలగు శిక్షణా కార్యక్రమాలను, ఇంటర్న్‌షిప్స్, ఫస్ట్ ఇయర్ నుంచే నిర్వహిస్తున్నామని తద్వార బహుళజాతి కంపెనీలలో అత్యధిక ప్లేస్‌మెంట్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి విశ్లేషించారు. విలువలతో కలిగిన విద్యనందించటంలో తమ కళాశాల అహర్నిసలు కృషి చేస్తుందని కళాశాల వైస్- ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. విద్యార్థులు పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక విప్లవమైన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ మొదలగు రంగాలలో ఆసక్తిని పెంచుకొని నైపుణ్యాలను పెంచుకోవటంలో ధృడ సంకల్పం కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రుల తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, హెచ్.ఒ.డిలు, డా॥ కె. అమిత్ భిందాజ్, డా॥ టి. చరణ్ సింగ్, డా॥ కె. స్ఫూర్తి, డా॥ యమ్. సుప్రియ మీనన్, డా॥ యమ్. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఏ టి సి కాలేజ్ నిర్మాణానికి భూమిపూజ



టీ మీడియా, ఆగస్టు 17 ,దేవరకద్ర:దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం పలమర్రి గ్రామం ఎన్నగుట్ట సమీపంలో 44 కోట్లతో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఏ టి సి కాలేజ్‌కు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యనుఅందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఏ టి సి కాలేజ్ ఏర్పాటుతో పలమర్రి, ఎన్నగుట్టతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యకు మరిన్ని అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, దేవరకద్ర నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రజలకు అవసరమైన విద్య, మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఎంపీ చొరవతో ఇందిరమ్మ ఆసరా



**టీ మీడియా, ఆగస్టు 17 , చంద్రుగొండ:**
ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం అశ్వరావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా చంద్రుగొండ మండలం వంకనంబరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో పూరి గుడిసెలో నివసిస్తున్న పైథా కృష్ణవేణి దైన్యస్థితిని స్వయంగా చూసి చలించిపోయారు. వెంటనే ఆమె ఇంటిలోకి వెళ్లి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. అక్కడికక్కడే సంబంధిత అధికారులను రప్పించి, రెండో విడత ఇందిరమ్మ ఇంటి పట్టాను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయించారు. అనంతరం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో ఆ పేదింటి మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేశారు. ఒక సామాన్యురాలి కష్టాలపై ఎంపీ తక్షణమే స్పందించి అండగా నిలవడం పట్ల..లిస్థానికులు, పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టాన్ని గుర్తించి ఇల్లు ఇప్పించిన ఎంపీ రఘురాం రెడ్డికి, ఎమ్మెల్యే ఆదినారాయణకు లబ్ధిదారు కృష్ణవేణి కృతజ్ఞతలు తెలిపారు

# మధ్యాహ్నపు చారే సాయంత్రం వడ్డిస్తారా?

● వార్డెన్‌కు ఎంపీ రఘురాం రెడ్డి హెచ్చరిక



**టీ మీడియా, ఆగస్టు 17, దమ్మపేట:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని గిరిజన బాలకల రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ భవన సముదాయాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కూడా పాల్గొని విద్యార్థుల వసతి, భోజన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నేరుగా వంటశాల వద్దకు వెళ్లి, అప్పటికే వండి ఉన్న అన్నం, చిక్కుడుకాయ కూర, చారును స్వయంగా పరిశీలించారు. అయితే, మెనూ ప్రకారం సాయంత్రం వేళ సాంబారు, కోడిగుడ్లు అందించాల్సి ఉండగా.. మధ్యాహ్నం వండిన చారునే సాయంత్రం కూడా పిల్లలకు వడ్డిస్తుండడాన్ని వారు గుర్తించారు. దీనిపై ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనంతరం స్టాక్ రూమ్‌ను పరిశీలించగా..లి కూరగాయలు, పండ్లు అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ చేసి ఉండడం వారి దృష్టికి వచ్చింది. బాధ్యురాలైన వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడవద్దని, పిల్లలను అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతమైతే సహించేది లేదని, అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

# గంజాయి కేసులో జైలుశిక్ష

**టీ మీడియా, ఆగస్టు 17, ఖమ్మం లీగల్ :**
గంజాయి కేసులో ఇద్దరు నిందుతులకు ఒక్కొక్కరికి రెండు ఏండ్ల జైలు శిక్ష..10 వేల రూపాయలు జరిమానా విధిస్తూ..మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డా.పుల్లాభట్ల పొగడ కృష్ణ అర్జున్ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... 2024 ఫిబ్రవరి 24 ఖమ్మం వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో మమత హాస్పిటల్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన దుగ్గిరాల సూర్య నారాయణఅనే వ్యక్తిని తనిఖీ చేయగా రెండు కేజీల గంజాయిని గుర్తించారు. నిందుతుడిని అదుపులో తీసుకునే విచారించగా అక్రమార్జన కోసం మరో మిత్రుడైన గంటేల నరేష్ అనే వ్యక్తి తో కలసి ఒరిస్సా నుండి 5 కేజీల గంజాయి తీసుకొచ్చి చేరో 2.5 కేజీల గంజాయి తీసుకోని ఖమ్మం నగరం అధిక ధరలకు గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణ వెల్లడించారు. నిందితుల నుండి నాలుగు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందుతులపై ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. నిందితులు :ప్రాసిక్యూషన్ తరుపున ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, ఇన్స్పెక్టర్ కరుణాకర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ , కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ హోంగార్డ్ ఎండీ.ఆయూబ్లు సహకరించారు.

# గంజాయి పట్టివేత

**టీ.మీడియా,ఆగస్టు17,చింతూరు:**
గంజాయిని రవాణా చేస్తున్నారని పక్కా సమాచారంతో చింతూరు ఎస్ఐ సంతోష్ కుమార్ స్థానిక బస్టాండ్ లో సోమవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. ఈ తనికీలలో కర్ణాటక కి చెందిన శేఖర్, హరీష్ ల నుండి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తో పాటు రెండు సెల్ ఫోన్లు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు. నిందితులిద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు . ఈ తనిఖీల్లో చింతూరు ఎస్పై ఎం సంతోష్ కుమార్, ఏపీ ఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ కే సుబ్రహ్మణ్యం, విఆర్ఓ,



వీఆర్ఏ, చింతూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గంజాయి విలువ సుమారు 5 లక్షల ఉంటుందని తెలి పారు.